# వచన కవిత్వ కథలకు మార్గదర్శకుడు

# శీలా వీర్రాజు



సమావేశంలో మాట్లాడుతున్న కవి నాళేశ్వరం శంకరం

రవీంద్రభారతి, అక్టోబర్ 13: ప్రము ఖ కవి, రచయిత శీలా వీర్రాజు సాహిత్యం, జీవితంపై నాదృష్టిలో అనే కార్యక్రమాన్ని ఆదివారం రవీంద్రభారతిలోని కాన్ఫ రెన్స్ హాల్‌లో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ కవి, విమర్శకులు నాళేశ్వరం శంకరం .. శీలా వీర్రాజు పై సమగ్ర విశేష ప్రసంగం చేశారు. శీ లా వీర్రాజు ప్రయోగవాది, ఆయన ప్రధా నంగా మధ్య తరగతి జీవన సంవేదనను చిత్రించాడు.. గొప్ప సౌందర్యోపాసకుడు, ప్రకృతి అన్వేష కుడు, సహృదయ స్నేహశీలి అని అన్నారు. వచన కవిత్వ కథలకు మార్గ దర్శకుడన్నారు. తన ఆత్మకథను వచన కథాత్మక కావ్యంగా తొలిసారిగా విద్యార్థి దశలోనే బతుకుబాట అనే నవలను రచించారని చెప్పారు. తెలుగు సాహిత్యంపై చెదిరిపోని కవితాత్మక ప్రయోగవాద ముద్ర వీలా వీర్రాజు అని విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో నందిని సిధారెడ్డి, మంద లపర్తి కిశోర్, డా.ఎస్.రఘు, శిఖామణి, శీలా సుభద్రాదేవి, రామిరెడ్డి సమ్మెట నగమల్లీశ్వరావు, ప్రొఫెసర్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.